# కొత్త పండగ

ఢాం–ఢాం–ఢాం–శంఖారావం చేశాడు సంక్రాంతి భిక్షకొచ్చిన జంగం శివలింగం!—

వాకిలినిండా లతలూ పూవులూ తీర్చి సుందరమయ్య రథాలు వరుసగా తీస్తున్న సుందరమ్మ చెంగుపట్టుకుని జీరాడుతోన్న పాపాయి కెవ్వున ఏడ్చి పడిపోయాడు! ఆమె చేతిలోని ముగ్గుబుట్ట ఆమెకు తెలియకుండానే జారి కింద ఒలికిపోయింది! పాపాయిని అమాంతం ఎత్తిగుండెల కదుముకొని 'పండగపూట ఇదేం ట్రాబాబూ!' అంటూ కళ్ళ నీళ్లు కారుతోంటే ఎంతో ఓదార్చింది! నిద్రపోతోన్న కళ లోపల్నించి ఉషాదేవికి లేచి జిగురో మంటూ, కళ్ళునులుముకుంటూ తల్లి దగ్గరికివచ్చి 'అమ్మ ఏంటే! పాపాయి ఏడుస్తున్నాడేమే!' అంటూ కెవ్వురుమని వీధులంకించుకుంది.! శివలింగం అడుగు కదపలేదు మొద్దుబారి. 'అమ్మగారూ. అమ్మగారూ' అంటూ అక్కడే నిలబడిపోయాడు!! వినంటుపోయ్యే అమ్మ— అక్కా 'ఏమండోయ్ సుందరమ్మగారూ. ఇవాళ పండగంతా వాగుడ్లోనే ఒరిగిపోతుంది లాగుందే!!' అనుకుంటూ వస్తున్నారు—

పాపాయి ఏడుపుమానాడుగాని కళ మాత్రం వెక్కి వెక్కి ఏడుస్తోనేవుంది. తల్లీ పిల్లలులోపలికి వెళ్ళారు—సుందరమ్మ బియ్యంపట్టుకు వాకిట్లోకి వచ్చేప్పటికి జంగం కేవర అదృశ్యమయ్యాడు! పండగతోటి ఈ జలాటముతో పోయి సుందరమ్మ ఎల్లాగో అయింది!!

తూరుపుకొండ చివళ్ళనుండి కెంపు బాణాలు వదుల్తూ వెనుకనుంచి ఎవరో వడివడిగా వస్తున్నట్టుగావుంది! బంగారు కొంగ వాలకాంతి తెలుసుకువస్తోంది. ఆవెలుగులో ఎవరున్నదీ తెలియటంలేదు. రంగురంగుల పిట్టలు రాగాలుతీస్తూ ఈ రోజు ఎం పెడుతున్నై దలిలో పెదచెరువుల్లో స్నానాలూ జపాలూ చేసే వాళ్ళ గుండెల్లోని గుబులు తాకింత అణుచుకున్నా ఆగక శోకాలూ, పాటలూ, అనుకోని స్వరాలతో బిగ్గరగా వెలికి వచ్చేస్తున్నయ్. ఇళ్లో గంటలమువ్వల గణగణలతో, 'గింయ్ గింయ్'—తంబురతం తాళాలతో జానా అని ఎవరెరిపిలేని మెండితనతీ, అపస్వరాల ఆనాయి మేళాల్లో, డూడూ బసవన్నలు కొత్తీరాలు—అయ్యల ప్రాతస్మరణీయులైతే మేము పోయింటికి వచ్చి కొబ్బాయా అన్నట్టుగానే వీధి గుమ్మంలో అచారిపచారిచేస్తూ, 'కస్తూరి రంగయ్య' కీర్తనలు దంచేస్తున్నారు.! ధిమేలు పోతు వాడొకడు; పిచ్చిమాస్తే పిల్లలే గాదు పెద్దలే మాడలిపోతారు! ఇంకా రకరకాల బిచ్చగాళ్ళు!! ఆహా! విచిత్రభోగం! కాని కరు

## బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

లేకుండా ఇంత సంబరం ఎవరుచేస్తున్నారు? వీళ్ళంతా బిచ్చగాళ్ళుగారు వృత్తులవాళ్ళు. వీళ్ళు లేకపోతే ఈ దేశంలో పండగే లేదు

ఎన్నడూ రాని పాలముంతలు నెత్తిన పెట్టుకొని గొల్లభామలూ, రేగుపండ్ల తట్టలతో లంబాడీ పడుచులూ, వసే, వాళ్ళ వెంట తగిలి కోడెకారు వాళ్ళచేరాలూ...

ఓహో! ఇదా పండగంటే! ఎంత సంరంభం తరగల నురుగులుగా మెరుస్తోందో!

శశిరేఖను అత్తారింటినుంచి తీసుకురావటానికి వెళ్లిన విశ్వనాథం నిన్న రాత్రికే రావాల్సింది ఆఖరుకు రాత్రికైనా వస్తారని చాలా పొద్దుపోయ్యేదాకా చూసింది. ఇవాళ పదిగంటలైనా రాలేదు. పాపాయి తో మైలోకైతే విచారం జావరకున్నా డుగాని, ఉలికులికి పడుతున్నాడు. 'నాన్న ఎత్తలే అమ్మా' అనిగీమాలి పరికిణీ జాకెట్టూ తొడిగించుకు తిరిగింది కళ. సుందరమ్మకు ఎటూ వివిలా పాలుపోవటం లేదు. అసలు ఇవాళ పండగలాగే లేదు. దండగలాగుంది.

సరీగ్గా రెండు ఝాములకల్లా భారంగాను తీసుకురాకుండా నేకరకరలాడుతూ విశ్వనాథం ఒక్కడే వచ్చాడు. సుందరమ్మ దిగాలుపోయింది అన్నికంటే విచిత్రం పాయిలో పిల్లలేవలేదు ఇప్పటిదాకా. ఎంతో ఆశగా గుచ్చిగుచ్చి అడిగింది అమ్మాయిని తీసుకురాలేదేమని. 'అల్లుడికి జబ్బుగావుంది... ఇవాళ్ళ పండగారేయి. ఇంటిదగ్గర వివాహం ఉంగారుపపరాలో అని వచ్చాగాని అతని క్షేమం బావుండలేదు' అన్నాడు కళ్ళద్దాల్లో నీళ్లు తిరుస్తోండగా.. సుందరమ్మ గుండె గుండె బాదుకుని ఏడుపు మొదలెట్టింది. విశ్వనాథం ఎంతో సముదాయించాడు...పిల్లలు ఆకలని ఏడుస్తున్నారు - ఇరుగమ్మ పొరుగమ్మ గుసగుసలూ, 'ఏమిటే వారింట్లో ఇవాళ తిరి తిరి కజ్జావేసుకున్నట్టున్నారేం?!' - 'కాదోయ్ వాళ్ళ పెద్దపిల్లకు చాలా జబ్బుగా వుందిట. తండ్రి ఇప్పుడే వచ్చినట్టున్నాడు చెప్పుకుంటున్నారు. అవిడ ఏడుస్తోంది.' - 'అల్లాగా! పాపం. వాళ్ళింట్లో నిన్న భోగికి పండ్లూ పిల్లలికి పొయ్యలేదు. ఇవాళ పొయ్యరు గామాలు' ఇల్లా ఎందరో ఎన్నో చెప్పుకున్నారు!

పిల్లలు భోంచేశారా లేదా అని ఎవరెండు కనుక్కుంటారు. అందులో పండగనాడు.

విశ్వనాథం పొరుగింట్లోకి వెళ్ళి, పొయ్యి రాజేసేసరికి బ్రహ్మప్రళయమైంది.

పక్కయింటి సరస్వతమ్మగారు, తీరుబాటుగా వెలుకేరివచ్చి 'ఏం సుందరమ్మా. శశిరేఖకు జబ్బుగావుందా. విడాఅయన వచ్చారుటగా' అన్నది.

సుందరమ్మకు ఆమాట మరీ తమ్మగా,

**పాలముంతలు నెత్తిన పెట్టుకొని గొల్లభామలూ, రేగుపండ్ల తట్టలతో లంబాడీ పడుచులూ వస్తే, వాళ్లవెంట తగిలి కోడెకారువాళ్ల చేరాలూ .... ఓహో ఇదా పండగంటే? ఎంత సంరంభం తరగలనురుగులుగా పొంగుతోందో?—**

బాధగా తోచింది! 'కాదు బామ్మగారూ. మా అల్లుడికి వంట్లో బాగులేదుట' - 'అట్లాగటోయ్. వాళ్ల లక్ష్మి చెప్పిందమ్మా - నాకేం తెల్సూ! సరేగాని ఇంకా భోజనాలు కావట్టున్నవేం?'

ఈమాట వినేప్పటికే సుందరమ్మకు ఏడుపు ఉబికి వచ్చింది. 'లేదు. ఈ పండగ లెందుకొస్తాయో అమ్మా, ప్రజల్ని ఏడిపించుకు తినటానికి - నిన్న భోగిమంటలో ఆ వీధిన ఓ అమ్మాయి వళ్ళంతా కాల్చుకుందిట. మన పక్కింటి రామస్వామి పండగ పండగ అని ఎన్నాళ్లనించో పెంచిన రెండేసి వందల కోడిపుంజులటమ్మా, ముక్కలు చెక్కలైనాయట. ఒకటే ఏడుపు వాళ్లింటిల్లిపాదీ - ఈయేడు మనూళ్ళో పండగ...'

'అకేమిటి సుందరమ్మా. పండగలెందుకేస్తే! ఎవళ్ల ప్రారబ్ధకర్మం వాళ్లనుభవిస్తారుగాని.'

వంటింట్లోంచి విశ్వనాథం 'వెధవతుక్కు వేదాంతాలు' అని బిగ్గరగానే పళ్లు కొరుకుతూ అంటూ, 'ఏఁయ్ వస్తావా?' అన్నాడు—

ఇది గ్రహించి సరస్వతమ్మగారు పీటం లేపి, 'పో అమ్మా పో. పండగనాడు ఉపోషం ఉండరాదు' అంటూ వెళ్లిపోయింది.

'నా కాకలిలేదు' అన్నది సుందరమ్మ.

'నాకూ ఆకలిలేదు' అనుకుంటూ బైటికి వచ్చి, 'పిల్లలు మాడిపోతున్నారు. వాళ్ళ మొహాన్నన్నా ఇంతపడెయ్!' అన్నాడు విశ్వనాథం.

'వాళ్ళూ సొమ్మసిల్లి పడుకొన్నారు'

'ఇవ్వాళ్టితోనే ప్రళయమా! నాకేమీ అర్థంకావటంలేదు. నీకుపిచ్చి రోజారోజుకూ ముదిరిపోతోంది'

జొన్నచేలో పడ్డదని లేగటావు కాలు విరగ్గొట్టారు అని రోజుకుంటూ వచ్చి చెప్పాడు పాలేరు పిల్లాడు అప్పుడే.—




లకు వస్తోంది. పోస్టేజీ అదనం. స్టాకు పరిమితంగా ఉంది. విలాసం ఇంగ్లీషులో వ్రాయండి:

KASHMIRI SHAWL HOUSE,
Durgiana (A. P. W.) Amritsar.


"ప్రళయమంటే ఇంకెట్లా వుంటుంది.' అని గోడకు జేరగిలబడ్డది సుందరమ్మ.

'సరేలే. ఈ పండగ లేకపోతే ఇంతబాధ వుండకపోను. ఇది ఎంతమందిని సంతోషపెడ్తుందో, ఎంతమంది ఈ కళ బాధ అనుభవిస్తారో మనదాకా వచ్చింది గనక మన కివ్వాళ తెల్సింది. ఈరోజున ఎంత ఆకలో! ఈరోజుకే నోరుంటే ఈ పాడీ ఈ పంటలూ గుటకాయస్వాహా చాలనే చాలవ్.

'దేముడికి దయవుండి అల్లుడికి కాస్త నిమ్మళించినట్టు ఉత్తరంవస్తే, మనం ప్రజల్లో కలిస్తే...పాపాయిదే ముంది లెండి, జడుసుకున్నాడు వెధవ. రేపు రక్షరేకు కట్టిస్తే ఒక్కదులుపు దులిపి ఆడుకుంటాడు'

'రేపు అన్నీ బాగానే ఉంటయ్! ఇవ్వాళ్నే!...ఆ కుర్రకుంకలకింత కూడు పెడ్తూ చచ్చిపోతారు-'

'ఏం పర్వాలేదు. మనలాంటి వాళ్ళు కోటాన కోట్లుంటారు దేశంలో'

'ఏం దేశమే పాడుదేశం. పిల్లాళ్లు శోష వచ్చి పడిపోతే'-బలవంతాన పిల్లల్ని వంటింట్లోకి ఎత్తుకెళ్ళి అన్నం తినిపించింది సుందరమ్మ-కాలువిరిగిన ఆవును పొద్దు పొద్దు గుంకుతుండగా మోసుకొచ్చి ఇంటి ముందు పడేశారు పాలేళ్ళు. దాని ఉపచారం కట్టుకట్టటం అయ్యేసరికి చాలా రాత్రయింది - పండగ పప్పులకు లొట్టలు కొట్టుకుంటూ వచ్చిన జీతగాళ్ళు ఈ వాలకమంతా చూసి చప్పగా జారిపోయ్యారు. ఆరాత్రంతా నీరసం వల్లనేమి, కష్టాలు కుష్టికి తెచ్చుకుంటూ నేమి నిద్రలే పట్టలేదు మర్నాడు తెలితెలి పోయేకాళ్ళు చేతుల్తో తడబడుతూ పిండరాశే కూడూ కూరా చేసింది సుందరమ్మ.

ఆరోజు కనుము! ఆరోజల్లా విన్నని నిందించటమేపని 'ఎన్ని పండగలో చూశాం, చేశాం గాని......'

తెల్లారగట్టే అల్లుడిగారూరు గాంధీపేట ప్రయాణమై వెళ్లారు. తలీ తండ్రిని చూసీ చూడ్డంతోనే శశిరేఖమీదబడి ఆవురుమని ఏడ్చింది ఇంట్లో ఎక్కడ చూసినా నిస్తబ్ధత.

ఆఘట్టమంతా ఒక శోకసాగరం.

కాని కమలనాథం జీవించటం అంటే పునర్జన్మ ఎత్తినట్టేఐంది. అల్లుడు బాగా కోలుకొన్న దాకా అక్కడే వున్నారు-నెల రోజుల తర్వాత అల్లుణ్ణీ బిడ్డనూ తీసుకు వచ్చారు. అసలే రివటలాగుండే శశిరేఖ మరీ వగడాకైపోయింది-ఆ నాటి సంక్రాంతి కటికి ఉపవాసం, అల్లుడి ఖాయిలాబెంగా, చాకిరీతో అసురుసురంటూ సుందరమ్మ ఇంటికొచ్చి మంచం పట్టింది. చాలా కాలా

ఒక హాలీవుడ్ చిత్రంలో హీరోయిన్‌తో హీరో అంటాడు "ప్రియా! తాగినప్పుడు నువ్వెంత అందంగా ఉంటావో తెలుసా!"

"ఛా, నేను తాగందే,"అని హీరోయిన్ కోపంగా అంటుంది.

"నువ్వు కాదు ప్రియా! నేను.

నికిగాని తేరిపి ఇయ్యలేదు. విశ్వనాథం గూడా ఏదో తిరుగుతోన్నా లంఖణాల వాడిమాదిరే లాగుతున్నాడు సంసారపు బండి.

అల్లుడూ బిడ్డా రెండు మూడు నెల్లున్నారు. గాని ఎన్నాళ్లకూ వీళ్ల కుజ్జిడ్డు వదలందే...వెళ్లారు.

దిగ్రుడ జీదని ఇంటికి ఏదో చుట్టుకుంది. ఇదో మనోవ్యాధి!-మళ్ళా సంక్రాంతి వస్తున్నది-ఇంకో నెలకు కళకు వాలుగేళ్ళూ నిండుతై-పాపాయికి రెండేళ్ళూ దాటుతే కాస్త కళ్లుచేసి బాగున్నారు! వరిపంట పితప ధాన్యం ఇంటికి చేరుకుంది. ఈయేడు రేగడిచేలకు మంచి పరువం ఏమిదోసపల్లో. ఆ కవు పడకండా కాసిసై!

'ఈసారన్నా పిల్లలను పదిరోజులు ముందుగా తీసుకురండి' అన్నది సుందరమ్మ.

పదిహేను రోజులు ముందుగానే శశిరేఖను తీసుకువచ్చాడు-శశిరేఖ సంక్రాంతి ముగ్గులూ, కళచేత గొబ్బిని తట్టించటం చేసేది-మగపిల్లాడైనా పాపాయి గూడా గొబ్బిళ్లునేసి, బాగా వచ్చీరాని మాటలతో, అక్కతో పాటలు పాడేవాడు ఆడేవాడు విసుపూ పారాణీ పెట్టించుకుని-భోగినాటికి వచ్చాడు కమలనాథం.

నిరిటి నించీ అంటుకున్న బాధలన్నీ పరగడైనై ఈసంక్రాంతికి! ఒక్కొక్కపారి పండగ మహాదుర్మార్గంగా వస్తుంది. ఒక్కొక్కపారి వచ్చినట్టే అనిపించనంత సంతోషప్రదంగా వస్తుంది.

వాళ్లదృష్టిలో కష్టాలకు నిరుటి సంకురాత్రే సంకురాత్రి! కొత్తకు సరికొత్త పండగ సుఖస్పర్శ ఈ సంకురాత్రి!! ★